శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్   ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06

సంచిక : 11

నేపథ్యం:

శ్రీ సార్ ఆరాధన ప్రత్యేక సంచిక

ఆషాఢ పౌర్ణమి

జూన్ 14, 2022

పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం	శ్రీ సార్ ఆరాధన రోజు ఈ క్రింది సార్ స్పీచ్ తో సత్సంగం జరిగింది. శ్రీ సార్ మన ఆలోచనలను అరికట్టే మందు “అల్లామాలిక్” అన్న ఎరుక అన్నది అనేక సన్నివేశాలతో తెలుపు తారు. http://saimastersevatrust.org/Speeches/LiveInThePresent_Poission%20for%20our%20thoughts%202.mp3

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

అహం కర్తుర్ అహం యజ్ఞః స్వధాహం అహం ఔషధం

మంత్రోహం అహం ఐవాజ్యం అహం అగ్నిర్ అహం హుతం

But it is I who am the ritual, I the sacrifice, the offering to the ancestors, the healing herb, the transcendental chant. I am the butter and the fire and the offering.



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

విషయ సూచిక

#	విషయం	పేజీ నెంబర్
1	సంపాదకీయం	3
2	భక్తుల అనుభవాలు	5
3	శ్రీ సార్ జీవిత గాధ గానం	15
4	సార్ ఆరాధన ఫోటోలు	18

సంపాదకీయం

శ్రీ సార్ ఆరాధన - సమ్మేళనము ఎందుకు ? శ్రీ సార్ ఆరాధన మనము చేస్తున్నామా ? శ్రీ సార్ ఆరాధన లో ఏమి చేయాలి ? శ్రీ సార్ ఆరాధన ఫలితం ఏమిటి ? అనే అంశాలకు శ్రీ సార్ ఆరాధన జరిపించిన తీరు, వివిధ భక్తులకు ఇచ్చిన అనుభవాలు సమాధానాలు. అనుభవైక వివరణలు.

ఈ సంవత్సరం శ్రీ సార్ ఆరాధనలో ఏమి - ఎలా చేసుకుందాము ? అని మొదలైన ఈ ఆరాధనా కార్యక్రమాలు, శ్రీ సార్ ఆరాధన రోజునే నిర్ణయించబడిన గురు బంధువు సాయిశివ కుమారుడు “గొర్తి కార్తికేయ” ఉపనయనం కూడా శ్రీ సార్ సన్నిధి, సాంగత్యంలో లో జరుపుకోవాలి అనే

సత్సంకల్పంతో ఈ రెంటినీ శ్రీ సార్ ఎలా జరిపిస్తారో అన్న ఉత్సుకతతో ముందుకు సాగాయి. మానవ మాత్రులముగా వివిధ భక్తులలో భిన్న సంకల్పాలు, శ్రీ సార్ ఆరాధన ఎలా, ఏమి జరగాలి అన్న కోరికలు ఉన్నా శ్రీ సార్ వాటినన్నింటినీ తీరుస్తూ, అద్భుత రీతిన సార్ పరిస్థితులను మలుస్తూ, మన(మనసులను)ను సంస్కరిస్తూ ఈ ఆరాధనను అత్యద్భుతంగా జరిపించారు. శ్రీ సార్ ఆరాధనలో భాగంగానే కార్తికేయ ఉపనయనము, శ్రీ సార్ కు రుద్రాభిషేకము, స్వామి సమాధి అనంతరం లీలలు (అసాధ్యం → సుసాధ్యం) పుస్తక ఆవిష్కరణ, శ్రీ వేణుగోపాల్ గారి సన్మాన కార్యక్రమము, రాత్రి కృష్ణ శాస్త్రి గారిచే శ్రీ సార్ సాంగత్యంలో భజన, శ్రీ సార్ జీవిత గానం, సాయంత్రం సార్ ఊరేగింపుతో అమ్మగారి వద్దకు, బ్రహ్మంగారిమఠం, సాయి మాష్టర్ విద్యాలయం, సాయి మాస్టర్ నిలయం-2 వెళ్ళటం, అచ్చట లఘు సత్సంగములు తో పాటు శ్రీ సార్ అడిగి మధ్యాహ్న సత్సంగం ఎలా చేయించు కొని వారి సన్నిధిని, సాంగత్యాన్ని అందరికి ఎలా అనుగ్రహించారో ఈ క్రింది అనుభవాలు తెలుపుతాయి. ఇన్ని కార్యక్రమాలు ఒక్క రోజులో అల్లుకు పోతూ జరగటం సాధ్యమా ? మన ప్రమేయం లేకుండా సద్గురు సంకల్పంతో సుసాధ్యం అని ఈ ఆరాధనలో అనుభవమైంది.

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

భక్తుల అనుభవాలు

శ్రీ సార్ ఆరాధన మనము చేస్తున్నామా ?

గుంటూరు ఉషారాణి గారు శ్రీ సార్ ఆరాధన కు కొద్ది రోజుల ముందు వారికి ప్రసాదించబడిన స్వప్న దర్శనము ఇలా వివరిస్తునారు: శ్రీ మాస్టర్ గారు భౌతికము గా ఉన్నప్పుడే వీరికి 6 సం || పై గా పరిచయము. శ్రీ మాస్టరు నెలకు రెండు రోజులు వారి ఇంట్లో ఆతిధ్యం స్వీకరించేవారు. వీరికి శ్రీ సార్ ఆరాధనకు వారం రోజుల ముందు శ్రీ భరద్వాజ మాష్టారు స్వప్న దర్శనం ఇచ్చి గొలగమూడి చూపించి, శ్రీ సార్ సమాధిని దర్శించమని దారి చూపారు. వీరు గొలగమూడి వచ్చి శ్రీ సార్ సమాధి వద్దకు వచ్చే సరికి శ్రీ సార్ ఆరాధన జరుగుతోంది. శ్రీ మాస్టరు శ్రీ సార్ ఆరాధనలో పాలుపంచుకోమని సందేశం ఇచ్చి చేయించారని వీరు భావించారు.

ఈ అనుభవం సాయి మాస్టర్ సేవాట్రస్ట్ (SMST) సభ్యులకు మధ్యాహ్నం చెప్పి సత్సంగం ఎప్పుడు అని అడిగారు. చిత్రంగా SMST సభ్యులు మధ్యాహ్నం చేసుకుందామన్న సత్సంగాన్ని వేరే యాక్టివిటీస్ లో ఉండి అశ్రద్ధ చేస్తున్న సందర్భంలో ఈ అనుభవం తెలియటంతో (మాష్టారు) చురక వేసి మధ్యాహ్న సత్సంగము ఉత్సాహంతో జరుపుకునేట్లు చేసారు. **ఈ రీతి సత్సంగం, శ్రీ సార్ ఆరాధనలో పాల్గొనట ప్రాముఖ్యాన్ని తెలిపారు.**

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాష్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

జరిపించడం శ్రీ మాష్టారు, సార్ లకు మనపై గల అపార కరుణ, సమాధి అనంతరము వారి అద్భుత మార్గదర్శకమును మరొక్కసారి ఎరుక పరచారు.

జూన్ 9, గురువారం సార్ ఆరాధన రోజునే సాయిశివ తనయుడి ఉపనయన ముహర్తం నిర్ణయింపబడటం గొలగమూడి శ్రీ సార్ సన్నిధిలోనే ఉపనయనం జరపాలని అనుకోవటం జరిగింది. దానికి అందరు సిద్ధమైనా ఈ రెండూ ఒకే ఆవరణలో, రెంటిలోనూ పాలుపంచుకోవటం కొందరికి ఉత్సాహం ఉండగా ఎలా జరుగుతాయి ? అనే సందేహం- అందోళన కూడా కొంత మందిలో చోటు చేసుకుంది.

అట్టి తరుణంలో సార్ ఆరాధన, తన తనయుడి ఉపనయనం ఒకే త్రాటిన అద్భుతంగా నడిపించిన శ్రీ సార్ కృప గురించి సాయి శివ చెపుతున్న కొద్ది విషయాలు :

1. జూన్ 9, గురువారం న సార్ ఆరాధన తెల్లవారు ఝామున నుండి నా తనయుడి ఉపనయనం ప్రారంభమైనది. మొదట 11-12 గం వరకు జరుతుంది అనుకున్న, ఉపనయన కార్యక్రమాలన్నీ ఉదయం 10:00 గం || కల్లా సజావుగా జరిగిపోయాయి. అప్పుడే సార్ దగ్గర రుద్రాభిషేకం మొదలు పెట్టడంతో నన్ను, నా భార్యను సంకల్పానికి

సుమతక్క, మా అమ్మ, నాన్న వాళ్ళతో పాటు కూర్చోపెట్టడం సార్ యొక్క అనుగ్రహంగా భావిస్తున్నాము.

2. అంతేకాదు ఆ రోజు మధ్యాహ్న ఆరతి అయిన వెంటనే శ్రీ వేణు గోపాల్ గారి ఉద్యోగ విరమణ, షష్ఠి పూర్తి కార్యక్రమము సహృదయంతో జరగటం అన్నీ చూస్తే ఆ సంఘటనలతో సార్ "చూసారా! ఆ కార్యక్రమాలు అన్నీ ఒకదానికొకటి ఏమి ఇబ్బంది లేక నేను వేసిన ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయి" అని చెప్పినట్లు ఉంది. ఇవన్నీ (కార్తికేయ ఉపనయనము, శ్రీ సార్ కు రుద్రాభిషేకము, స్వామి సమాధి అనంతరం లీలలు (అసాధ్యం → సుసాధ్యం) పుస్తక ఆవిష్కరణ, శ్రీ వేణుగోపాల్ గారి సన్మాన కార్యక్రమము, మద్యాహ్న సత్సంగం, సాయంత్రం సార్ ఉరేగింపుతో అమ్మగారి వద్దకు, బ్రహ్మంగారిమఠం, సాయి మాష్టర్ విద్యాలయం, సాయి మాస్టర్ నిలయం-2 వెళ్ళటం, అచ్చట లఘు సత్సంగములు, రాత్రి కృష్ణ శాస్త్రి గారిచే శ్రీ సార్ సాంగత్యంలో భజన, శ్రీ సార్ జీవిత గానం) ఒక ప్రవాహంలా, సహజాతి సహజంగా, ఎంతో సందర్భోచితంగా జరిగినట్లు ఉన్నాయి. అంతేగాకుండా మనం వేసే ప్లాన్ ల కంటే అద్భుతంగా జరగాయి.

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అందరూ సంతోషంగా, ఆత్మీయ భావంతో ఈ కార్యక్రమాలన్ని ఒకే కార్యక్రమంగా పని చేసారు.

3. జూన్ 6 న ఉపనయనం చేసే బ్రహ్మగారిని మండపం చూపటానికి, మిగిలిన విషయాలు మాట్లాడడానికి సాయి మాస్టర్ నిలయంకు తీసుకు వచ్చాము. సార్ సమాధికి నమస్కారం చేసుకున్న తర్వాత మండపం కొరకు స్టేజి, షామియానాలు వేస్తున్నాము అని చెప్పాము (అంతకు ముందే 17 వేల రూపాయలకు అవన్నీ ఫంక్షన్ ఫర్నిచర్ తో సహా మాట్లాడాము). కానీ ఆయన వెంటనే వేదిక వద్దనీ, ఈ షామియానాలు, హైరర్స్ దగ్గర తీసుకొచ్చేవి అన్నీ కూడా శుభ, అశుభ కర్యాలకు ఉపయోగిస్తారు. మీరు సాంప్రదాయ పద్ధతిలో చేసుకోవాలంటే ఏ ఆర్భాటాలు వద్దనీ, అక్కడే నేల మీద ఆవు పేడతో అలికి, దాని మీద ముగ్గు వేసి హోమం ఏర్పాటు చేయమని, వచ్చిన వాళ్లు కూర్చోవటానికి చాపలు వేయమని, అలంకరణలు చేయొద్దని చెప్పారు. మొదట కొంత ఆశ్చర్యానికి గురైనా ఆయనకు ఆ ప్రేరణ కలిగిస్తున్నదని సార్ అని, ఆడంబరాలకు పోకుండా నిరాడంబరంగా చేసుకోవటం సార్ కి ఇష్టమని అనుకున్నాము. కానీ నా భార్య దేవికి అలంకరణ, స్టేజి లేకపోతే ఫోటోలు ఎలా వస్తాయి అని

అనుకుంటుంటే బ్రహ్మగారు వెంటనే మీకు ఫోటోలు కావాలా? సాంప్రదాయ పద్దతిలో ఉపనయనం, బ్రహ్మోపదేశం జరగాలా? అని అడిగారు. అక్కడే ఉన్న గురుబంధువు శివరత్నం బ్రహ్మగారు చెప్పినట్లు వినాలని, అన్ని ఏర్పాట్లు చూసుకుంటానని భరోసా ఇవ్వటంతో దేవి సంతోషంగా ఒప్పుకుంది. పై విషయం వేణు గోపాల్ గారితో చెప్పగానే ఆయన లోతుగా ఆలోచించి ఇక్కడ ఎన్నో శుభ కార్యాలు జరుగుతాయి మరి వాటి కోసం కావలసిన ఫంక్షన్ ఫర్నిచర్ (పెద్ద స్టవ్, హాట్ బాక్స్ లు, టేబుల్స్, కుర్చీలు), సైడ్ కర్టైన్స్ మొ || అవసరమైనవి కూడా మనమే ట్రస్ట్ తరపున కొని పెట్టుకుందామని చెప్పటం కూడా సార్ సంకల్పమే అని అనుకున్నాము. అలంకరణలకు కూడా “మీరు వేలు రు|| పెట్టి అరటి చెట్లు తీసుకు రావద్దు మన పెరటిలోని అరటి చెట్లను వాడుదాము” అన్నారు. అంతటితో మాములుగా అద్దెకు తెచ్చే షామియానలతో, వస్తువులతో జరిగే ఉపనయనం, ఆరాధన, తరచూ సాయి మాష్టర్ నిలయంలో ఫంక్షన్ లకు ఏమి కావాలో అవి కొనుక్కుని ఎప్పటికి సమకూర్చుకొనే మాద్యమముగా నిరాడంబరంగా, సహజాతి సహజంగా జరగటం అంతా సార్ సంకల్పము కాక మరేమీ?

4. ఉపనయనం జరిగేటప్పుడు ఫోటోగ్రాఫర్ తీసే అతను అటూ ఇటూ తిరగమని చెపుతున్నప్పుడు మేము కూడా కాదనలేక తిరుగుతున్నాము. అప్పుడు చేసే ఉపనయనం క్రతువు మీద, అక్కడ ఉన్న అగ్ని దేవుడు, గురువు మీద శ్రద్ధ, దృష్టి పూర్తిగా పెట్టలేకున్నాము. క్రతువు మీద దృష్టి పెట్టాలని ఉన్నా ఫోటోగ్రాఫర్ వాళ్లకు నేను గట్టిగా చెప్పలేకున్న సమయంలో సార్ బ్రహ్మ గారికి ప్రేరణ పెట్టి అయన గట్టిగా మమ్మల్ని అరచి చేసేదాని మీద పూర్తిగా శ్రద్ధ పెట్టండి. ఇక్కడ నాంది దేవతలను, అగ్ని హోత్రాన్ని పెట్టి వాటి మీద శ్రద్ధ లేకుండా ప్రవర్తించడం అపచారమని చెబుతూ, మీరు ఏమైనా చెప్పాలని ఉన్నప్పుడు మాకు చెప్పండి మేము ఆపుతాము, అంతేగానీ మాట్లాడుతూ ఇక్కడ క్రతువు చెయ్యకూడదు అని మాకు చెప్పారు. అంతేగాకుండా ఫోటోగ్రాఫర్ తో కూడా మమ్మల్ని అటూ ఇటూ ఫోటోల కోసం త్రిప్పమని అడగవద్దని, వాళ్లు సహజంగా క్రతువులో పాలుపంచుకునే ఫోటోలు మాత్రమే తీసుకోమని చెప్పారు.

ఈ సందర్భంలో గుర్తు వచ్చిన సన్నివేశాలు: అన్నయ్యకు (సాయి సుబ్రహ్మణ్యం) గొలగమూడి లో ఉపనయమైన తరువాత శ్రీ సుబ్బరామయ్య సార్ అన్నయ్యతో “**నువ్వు అగ్నిహోత్రం సాక్షిగా మాట ఇచ్చావు కాబట్టి**

తప్పకుండా గాయిత్ర్ మంత్రం అర్ధ సహితంగా (కనీసం 3 సార్లు అయినా) చెయ్యాలని", అమ్మతో "**సాయి మరిచిపోతాడేమో మీరైనా చెప్పండి, అన్నం తినేటప్పుడైనా చెయ్యమని**" పలుమార్లు హెచ్చరించేవారు. ఇప్పుడు ఈ క్రతువులో కూడా పొరపాట్లు జరగబోతుంటే వాటిని జరగనివ్వకుండా సార్ బ్రహ్మ గారి రూపంలో హెచ్చరించారు అనిపించింది.

ఈ కార్యక్రమలు అన్ని తన ప్రేమ, కరుణతో, అడుగడుగునా వారి సాయంతో, వారి పర్యవేక్షణలో జరిపించడమే కాక, అట్టి గుర్తింపు కలిగేటట్లు దివ్య అనుభవాలను ప్రసాదించి ఎరుక పరచినందుకు శ్రీ సార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు.

శ్రీ వెంకయ్య స్వామి లీలలు పుస్తకం అతి తక్కువ సమయంలో తాయారు అయి శ్రీ సార్ ఆరాధనకు అందిన విధం నగేష్ ఇలా పంచుకుంటున్నాడు.

జూన్ 4వ తారీఖున వెంకయ్య స్వామి వారి లీలలు సేకరణ మొదలు పెట్టి జూన్ 9వ తారీఖున సుబ్బరామయ్య సర్ ఆరాధనకు పుస్తకం ప్రింట్ వచ్చేటట్లుగా సంకల్పించడం జరిగింది. కొన్ని లీలలు రెడీగా ఉన్నాయి, మరి కొన్ని లీలలు అప్పటికప్పుడు సేకరించటం జరిగింది. అందులో భాగంగా ఉమామహేశ్వర రావు గారి అనుభవాలు చెప్పడానికి వారికి టైం సరిపోలేదు. ఉమామహేశ్వర గారు పోలీస్ స్టేషన్లో హెడ్

కానిస్టేబుల్ గా పని చేస్తారు. పోలీస్ స్టేషన్ లో ఉండే వాయిస్ రికార్డ్ చేసి నాకు పంపారు. మొత్తం మీద ఏడవ తారీకు ఉదయం 10 గంటల యాభై నిమిషాలకు ఫైనల్ సాఫ్ట్ కాపీ తయారయింది. అప్పుడే ప్రింటర్స్ కి పంపడం జరిగింది. వారు ఎంతో శ్రద్ధతో ఆ సాయంత్రానికి 200 కాపీలు ప్రింట్ చేసి ట్రాన్స్ పోర్ట్ వారికి గొలగమూడి చేరేందుకు కూడా పంపించారు. ఇది సాధారణం గా ఇంత త్వరగా (**ఒక్క రోజులో**) ప్రింట్ అవ్వడం పంపించడం అసాధ్యమైన పనే ఎందుకంటే ఇంతకు ముందు పుస్తకాలు ఒకటి,రెండు నెలల వరకు కూడా వెయిట్ చేయాల్సి వచ్చేది. అయితే ట్రాన్స్పోర్ట్ వారు మనకి తొమ్మిదో తారీఖు కి అంటే ఆరాధనకు ఇస్తారా లేదా అని వారికి ఫోన్ చేస్తే ఇంకా మూడు రోజులు పడుతుందని చెప్పారు. ఇంక మరి ఆశ వదిలేసాను, ఎందుకంటే ఆరాధనకు పుస్తకం ఆవిష్కరించాలని ప్రయత్నం. స్వామి వారిని తలుచుకొని స్వామి మీరింత వరకు అన్నీ సాధ్యం చేసి, చివరకు ఇలా అయింది ఏమిటి? అనుకున్నాను. కానీ నాకు తెలియకుండానే హైదరాబాదులో ఉన్న వెంకటేశ్వరరావు గారు మరొక వంద పుస్తకాలు అతి త్వరగా ప్రింట్ చేయించి పంపించడానికి ఏర్పాటు చేశారు. ఆ విషయం ఎనిమిదో తారీకు సాయంత్రం తెలిసింది. 9వ తారీకు ఉదయానికే పుస్తకాలు చేరిపోయాయి. సార్ కుమార్తె సుమతి అక్క,

కుమారుడు శ్రీ శేషయ్య గారు పుస్తకం ఆవిష్కరణ చేశారు. అసలు ఈ పుస్తకం ఇప్పుడు వీలు కాదు రిలీజ్ చేయడం వెంకయ్య స్వామి ఆరాధనకే చేద్దామని సజెషన్స్ వచ్చాయి. కానీ స్వామి వారు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. ఈ పుస్తకం పేరు పుస్తకం విడుదలయ్యే లీలతో సార్థకం చేశారు. (**విజ్ఞప్తి:** ఆరాధన రోజు స్వామి కృపతో విడుదల అయిన ఈ పుస్తకాన్ని ఈ E-magazine తో జత పరస్తున్నాము. చదివి ఆనందించగలము.)

శ్రీ సార్ ఆరాధన ఫలితం ఏమిటి ?

సమ్మేళనము, శ్రీ సార్ ఆరాధనలో పాల్గొంటే కలిగే ఆశీస్సులు ఎంతటివో కలిచేడు గోపాల్ గారికి వచ్చిన ఈ క్రింది స్వప్న సందేశం తెలుపుతుంది.

కలిచేడు గోపాల్ గారికి జూన్ 8 వ తేదీ రాత్రి కల్గిన స్వప్నంలో ఒక చోట ఫంక్షన్ జరుగుతోంది (ఆయనకు ఆ ఫంక్షన్ ఏమిటో, ఎక్కడ జరుగుతోందో తెలియదు). ఆయన కూడా దాంట్లో పాలు పంచుకుంటున్నారు. ఆ ఫంక్షన్ లో కనిపించిన అందరూ ఒక అలౌకికమైన ఆనందంలో తేలియాడుతూ ఉండటం, తృప్తి శాంతులతో ఉండటం కనిపించింది. అందరి చుట్టూ ఒక కాంతి పుంజం కనపడింది. అంతటితో స్వప్నం ముగిసింది. తరువాత రోజు (జూన్ 9) సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ ఆరాధన సందర్భంగా వస్తూ తమ దగ్గర శ్రీ వెంకయ్య స్వామి, శ్రీ భరద్వాజ మాస్టర్ స్పర్శతో

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

పునీతమైన వస్త్రాన్ని (ఆయన ఎంతో జాగ్రత్తగా ఒక బ్రీఫ్ కేసు లో దాచి పెట్టుకున్నది) సార్ ఆరాధనకు తీసుకు వచ్చారు. అక్కడ ఉపనయనం, అగ్నిహోత్రం చూచి అక్కడ వానిని ఉంచి ఆశీస్సులు ఇచ్చారు. అంతేగాకుండా సార్ కి ఉన్న సింహాసనం మీద ఆ వస్త్రం పెట్టడం, కలలోని ప్రేరణ ద్వారా సార్ "నేనే అన్ని పనులు చేయిస్తున్నాను" అని చెపుతూ తమను ఆశ్రయించిన వారికి తృప్తి శాంతులు తప్పక ప్రసాదిస్తామని అభయం ఇస్తున్నారు అని అవగతమైంది.

శ్రీ కృష్ణశాస్త్రి గారిచే జరిగిన భజన పాటలు

1	నీ నామమే నా ప్రాణమే నీ కీర్తనే నా వేదము
2	ఏమని పిలువనుఎంతని వేడను - నీరజ నాయనా కరుణా భరణా
3	గురువారమ్ము నేడు - గురువా రమ్ము నా తోడు
4	కన్నా తండ్రి రారా నా సాయి రారా
5	శ్రీ సార్ జీవిత గాధ గానం

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ సార్ జీవిత గాధ గానం

ఓం శ్రీ సాయిరాం

Ch. శిరిష వాళ్ళ నన్నగారైన శ్రీ కృష్ణ శాస్త్రి గారు రచించి, శ్రీ సార్ సన్నిధి లో సార్ ఆరధనరోజు అందించిన శ్రీ సార్ జీవితగాధ గానం (వారి గాత్రం తో)

గొలగమూడి వాస్థవ్యులైన శ్రీ సుబ్బరామయ్య సారూ

మా హృదయాలలో ఉంటారు కలకాలం మీరూ

సుబ్బరామయ్య సారూ| ఉన్నారు మీరు ||

శేషమ్మ - శేషయ్య పుణ్య దంపతులకు

చెముడుగుంట లోన జన్మించినారు

బాల్యమప్పటి నుండి సేవయే శ్వాసగా

ఆర్తుల నందరినీ ఆదరించినారు

గ్రంథరచనలు, సత్సంగములతో

పంచశీల సూత్రములు ఆచరించినారు

వెంకయ్యస్వామిని, భరద్వాజ మాస్టర్ ని సేవించి మీరు తరియించినారు |

జోహార్ జోహార్ సుబ్బరామయ్య సారూ !

అందుకోండి మా అందరి నివాళులు నేడు !!

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సర్వసమర్ధత, సర్వవ్యాపకత్వము

కలిగిన వారని భరద్వాజ మాస్టర్ కొనియాడిరి మిమ్ము

పరులకోసమెప్పుడూ ప్రాకులాడువారని

జిహ్వను జయించి జీవించినారని

దర్గాస్వామి కీర్తించిరి మిమ్ము

జోహార్ జోహార్ సుబ్బరామయ్య సారూ !

అందుకోండి మా అందరి నివాళులు నేడు !!

సర్వజ్ఞత కలిగి మీరు ఎన్నేన్నో అనుభూతులు

ఎల్లప్పుడూ ఇచ్చినారు అందరికీ మీరు

ఎవరికే ఆపద ఎప్పుడొచ్చినా

నేనున్నానంటూ అండగా ఉన్నారు

నేనున్నానంటూ ఆదుకున్నారు |

బోధనలతో బాధలను మరిపింప జేసి

చేయి పెట్టి అందరిని ముందుకు నడిపారు

జోహార్ జోహార్ సుబ్బరామయ్య సారూ !

అందుకోండి మా అందరి నివాళులు నేడు !!

నియమపాలన లో మీకు మీరే సాటి

మా అందరి జీవితాలు తీర్చిదిద్దినారు

చక్కనైన బ్రతుకును అందించినారు

తెలిసీ తెలియక చేసిన తప్పులన్నీ మన్నించి

కలకాలము మీ కృపను మాపైన చూపండి

జోహార్ జోహార్ సుబ్బరామయ్య సారూ !

అందుకోండి మా అందరి నివాళులు నేడు !!

తరతమ భేదం లేక ఒకటిగా ఉంటూ

శ్రమతో సేవ - సేవతో కైవల్యం

ఆచరించు భాగ్యము మా అందరికీ ఒసగండి !

క్షణమైనను మిమ్ము మేము మరువలేము సారూ |

ఎల్లప్పుడు మీ తలపులు విడువలేము సారు ||

జోహార్ జోహార్ సుబ్బరామయ్య సారూ !

అందుకోండి మా అందరి నివాళులు నేడు !!

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ సుబ్బరామయ్య మహారాజ్ కీ జై !!

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సార్ ఆరాధన విశేషాలు

శ్రీ వెంకయ్య స్వామి ఎన్నో సంవత్సరాలు ఉపయోగించిన వస్త్రము, అదే వస్త్రాన్ని శ్రీ భరద్వాజ మాస్టారి స్పర్శతో పునీతం చేసుకున్న కలిచేడు గోపాల్ గారికి స్వప్న సందేశం ఇచ్చి తెప్పించుకుని ఆ రోజు జరిగిన అన్ని కార్యక్రమాలు కేవలం సద్గురు కృప అని నొక్కి చెప్పుతున్నారు సార్



శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ సార్ సన్నిధిలో, ఆశీర్వాదముతో జరిగిన గొర్తి మేదినీ దేవి, సాయిశివ తనయుడైన కార్తీకేయ ఉపనయనం

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నంది మొహం భోజనానికి తయారుగా ఉన్న బ్రహ్మచారులు

శ్రీ సార్ కి రుద్రాభిషేకం

రుద్రాభిషేకం ప్రారంభంలో సంకల్పానికి కూర్చున్న వారిలో

గొర్తి మేదినీ దేవి, సాయిశివ

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

వెంకయ్య స్వామి లీలలతో కూడిన “అసాధ్యం → సుసాధ్యం “ అనే పుస్తక ఆవిష్కరణ

-------- సద్గురు దేవా శరణం శరణం ---------



శ్రీ వేణు గోపాల్ గారి (సార్ స్టూడెంట్) రిటైర్మెంట్ ను, షష్ఠి పూర్తిని పురస్కరించుకుంటూ వేణు గోపాల్ సార్ కి ఆత్మీయ సత్కారం

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

శ్రీ సార్ సన్నిధిలో భోజనాలు

శ్రీ సార్ ఊరేగింపు యాత్ర

శ్రీ కృష్ణ శాస్త్రి గారి భజన

శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

-------- సద్గురు దేవా శరణం శరణం ---------